గడప గడపకు వెళ్లి.. ఓట్లు అడిగి..



ప్రచారంలో పాల్గొన్న భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, తదితరులు

ఆల్విన్‌కాలనీ: బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇన్‌చార్జి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఓటర్‌లకు వివరించారు. బూత్ అధ్యక్షులు చందు, ప్రసాద్, జయదీప్, కార్తీక్, అజయ్, హరీష్, విజయ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ఇంటింటి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మోతీనగర్: మూసాపేట డివిజన్‌లో మల్కాజ్‌గిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకోసం శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరావు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులను కలుసుకొని ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు మద్దతు పలకండి



ప్రచారంలో తూము శ్రావణ్‌కుమార్

మోతీనగర్: బీఆర్‌ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మూసాపేట డివిజన్ బబ్బుగూడ, కబీర్‌నగర్‌లలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీ అధ్యక్షుడు బోడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటాం



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక రెడ్డితో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంప్రదాయమైన బోనాలు, బతుకమ్మలు, కోలాటాలతో మహిళలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలందరికీ ఇచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి 72 వేల పైచిలుకు ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రతి డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి ఆ సమస్యలను నెరవేర్చామన్నారు. సంక్షేమ పథకాలు, రావలసిన నిధులు, కావలసిన అభివృద్ధి కావాలంటే ఖచ్చితంగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశం



శేరిలింగంపల్లి పాస్టర్స్‌తో సమావేశమైన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్స్‌తో శనివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్స్ బీఆర్‌యస్ బలపర్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు పూర్తి స్థాయి మద్దతు తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



ఓల్డ్‌బోయిన్‌పల్లి: మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి దోహద పడాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కోరారు. శనివారం సాయంత్రం ప్రియదర్శిని హోటల్ నుంచి సునీత మహేందర్‌రెడ్డితో కలసి ర్యాలీ నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి చౌరస్తా నుంచి హస్మత్‌పేట చౌరస్తా, ముస్లీం బస్తీ, స్టార్ పాయింట్ హోటల్ మీదుగా అంజయ్యనగర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నీరాజనాలు పలికారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఆల్విన్‌కాలనీ: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ బీఆర్‌యస్ పార్టీ ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు వెంకట్ నాయక్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ముమ్మర ప్రచారం

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు చురుగ్గా ప్రచారం చేస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో అయా ప్రాంతాలలో ముమ్మర ప్రచారం చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యాధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ముందుకు వెళుతున్నారు. శనివారం సాయంత్రం హస్మత్‌పేట, లయన్స్ టౌన్ కాలనీ, మందులబస్తీ, ఎల్బీనగర్, కోయబస్తీ తదితర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాథ్, ఉదయ్‌యాదవ్, ఖదీర్, పిట్ల రాజు పాల్గొన్నారు.

స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి సాయిబాబా నగర్‌లోని ఓ స్క్రాప్ దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది.స్థానికులు తెలిపిన మేరకు.. సాయిబాబా నగర్‌లో హాజింఖాన్ స్క్రాప్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇనుము,వైర్లు,ప్లాస్టిక్ నిల్వ ఉన్నాయి.వీటితో పాటు పెయింట్ డబ్బాలు ఉండటంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి.అనుమతి లేకుండా చిన్న సిలిండర్లను నిల్వ చేయడంతో అందులోని ఓ సిలిండర్ లీకై పేలి అగ్ని ప్రమాదానికి కారణమైంది. పక్కనే ఉన్న స్క్రాప్‌కు అంటుకుని మంటలు చెలరేగాయి. స్థానికులు ఫిర్యాదు చేయడంతో అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఆస్తినష్టం ఎంత జరిగిందో తెలియవలసి ఉన్నది.

కమలమ్మ నగర్ కాలనీలో పాదయాత్ర

ఆల్విన్‌కాలనీ: చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని ఎన్నికల్లో ఆల్విన్‌కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని కరపత్రాలను పంచుతూ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ మద్దతు కోరిన ఎమ్మెల్యే

మోతీనగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం అల్లాపూర్ డివిజన్‌లోని సున్నం చెరువు పార్కులో ముఖ్య నాయకులు, వాకర్స్‌ను కలిసి మల్కాజ్‌గిరి బీఆర్‌యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహా బేగం, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.